సోదరభావంతో మెలగాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయకర్త అనిరుద్ రెడ్డి



నవ తెలంగాణ -మిడ్జిల్

కులమతాలకతీతంగా సోదరభావంతో మెలగాలని కాంగ్రెస్ జడ్చర్ల నియోజకవర్గ సమ న్వయకర్త అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వాడియాలలోని సలోమి చర్చిలో ప్రా ర్థనలు చేశారు. చర్చి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం సంఘ పెద్దలు శాలువాపూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ జాన్, వీరస్వామి మాదిగ, వాడియాల మాజీ సర్పంచ్ వెంకటేష్‌గౌడ్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సంపత్‌కుమార్, బీర్ల మల్లయ్య, బీరయ్య, రమేష్, బంగారు, బొర్రా రవికుమార్, సంఘ పెద్దలు వెంకటయ్య, పరిమళ రాజు, రత్నమయ్య, నితిన్, లలితమ్మ, రుతమ్మ, వజ్రమ్మ, అనిత, సుక్కమ్మ, మరియమ్మ, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్

1 సోమవారం 20 ఫిబ్రవరి 2023

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



రాజాపూర్: మండలంలోని కల్లెపల్లి పంచాయతీలోని ఆదివారం పల్లుగుట్ట తండాకి చెందిన జాటావత్ శ్రీకాంత్ (19) మృతిచెందారు. మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రి యలకు ఆర్థికసాయంగా పార్టీ యువనేత చించోడ్ అభిమాన్యురెడ్డి రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీటీసీ రఘునందన్, సర్పంచ్ కవిత, రాంగోపాల్, మున్యనాయక్, చిన్నబాబు, కిషన్, ఈశ్వర్, సితరారం, పార్టీ నాయ కులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆశలు అడియాశలే

- గడపదాటని తెల్లబంగారం
- పత్తికి లభించని మద్దతు ధర
- పెట్టుబడి రాక రైతుల విలవిల
- రూ.12 వేలకు పెంచాలని డిమాండ్





నవ తెలంగాణ - మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఒకవైపు వర్షాలు అధికమై దిగుబడి తగ్గింది. రెండు నెలలుగా నిరవధిక వర్షాలు రావడంతో పంట పొలాలు నీరు చిచ్చులేసిపోయాయి. దీంతో 20 క్వింటాళ్ల దిగుబడి రావాల్సిన ఎకర పొలంలో రెండు, మూడు క్వింటాళ్లకు పడిపోయింది. పెట్టుబడి పెరిగి దిగుబడి తగ్గడంతో రైతన్న పీకల్లోతు కష్టాల్లోకి కూరుకుపోయాడు. కనీస మద్దతు ధర లేకపోవడంతో పండించిన పంట రైతన్న కడప దాటడం లేదని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తెల్లబంగారం పండించిన రైతులకు కష్టాలు తప్పడంలేదు. మద్దతు ధర లభించక దళారులు నిర్ణయించిన ధరకే పత్తిని అమ్ముకుంటున్నారు.

ఇళ్లలోనే పత్తి నిల్వలు..

పంటను తక్కువ ధరకు అమ్ముకోలేక కొందరు ఇళ్లలోనే పత్తిని దాచుకుంటున్నారు. రెండు, మూడు నెలలుగా పత్తి నిల్వ ఉంచడంతో తేమ తగ్గి తూకం తక్కువ అయ్యే అవకాశాలు లేకపోలేదు. మద్దతు ధర లభించక దళా రులు నిర్ణయించిన ధరకే పత్తిని అమ్ముకునే పరిస్థితి దాపురించిందని తెలకపల్లి, బిజినెపల్లి మండల రైతులు వాపోతున్నారు. ఎకరం రూ.40 వేల పెట్టుబడితో పత్తి సాగు చేస్తే పెట్టుబడిలో సగం ధర అయినా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటకు తెగుళ్ల సోకి కొంత నష్టపోగా.. ధర పూర్తిగా తగ్గడంతో మరింత నష్టపోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పడిపోయిన ధర

పత్తి సీజన్ ఆరంభంలో క్వింటాల్ పత్తి రూ. 10వేల నుంచి రూ. 12 వేల ధర పలికింది. పత్తి ధర రోజురోజుకూ పెరుగుతుండటంతో దళారులు కొనుగోలు చేయడం నిలిపివేశారు. పత్తికి డిమాండ్ లేదంటూ ధరను తగ్గించడం మొదలు పెట్టారు. ముందుగా రూ. 12వేల ఉన్న పత్తిధర రూ.10వేలకు తగ్గించారు. తర్వాత రూ. 9వేలు, రూ.8వేలు, చివరికి రూ. 7వేల వరకు తగ్గించారు. ప్రారంభంలో ఉన్న ధర కంటే మరింత పెరిగే అవకాశం ఉంటుందన్న ఆశతో చాలామంది రైతులు పత్తిని విక్రయించలేదు. ధరలు పడిపోయే అవకాశం ఉందన్న విషయాన్ని గ్రహించిన రైతులు పెద్ద మొత్తంలో విక్రయాలకు సిద్ధమయ్యారు. పరిస్థితిని గమనించిన దళారులు కొనుగోళ్లను క్రమ క్రమంగా తగ్గించారు. దీంతో ప్రస్తుతం మార్కెట్లో క్వింటాలు పత్తి ధర రూ. 7వేల నుంచి రూ. 7500లకు కొనుగోలు చేస్తుండటంతో రైతుల బాధ వర్ణణాతీతం.

మద్దతు ధర కల్పించాలి

ధరలు పడిపోవడంతో రైతులు ఇళ్లలోనే పత్తిని నిల్వ చేస్తున్నారు. ధర పెరిగినప్పుడు విక్రయించాలని తెలకపల్లి, బిజినెపల్లి, తాడూరు, గద్వాల, గోపాల్పేట మండల రైతులు నిర్ణయించుకున్నారు. పంటకోసం చేసిన అప్పులను తిరిగి మరోచోట అప్పులు చేసి తీరుస్తున్నారు. పత్తికి సరైన మద్దతు ధర నిర్ణయిస్తే తప్ప తమ కష్టాలు తీరవని రైతులు పేర్కొంటున్నారు.

చేసిన అప్పు తీరే దారి లేదు..



మూడు ఎకరాల్లో పత్తి సాగుచేశా. ఆశించిన స్థాయిలో పంట దిగుబడి రాలేదు. ఈ సారి పత్తికి ప్రా రంభంలో మంచి ధరపలికింది. రోజురోజుకూ డిమాండ్ పెరుగుతుండటంతో దళారులు ధరలను ని యంత్రించారు. ధర పెరుగుదల కోసం ఎదురు చూ స్తు న్నాం. గతేడాది కంటే ఈసారి పంటను పెద్దమొత్తంలో సా గుచేయడంతో పెట్టుబడులు భారీగా పెరిగాయి. మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నాం. మూడు ఎకరాల సాగుకు రూ.90000 అప్పు చేసి పెట్టుబడి పెట్టా. అప్పు తీర్చే దారి లేక పంట పొలాలు అమ్ముకునే దుస్థితి నెలకొంది.

– భగవంతు రావు, రైతు, రాయిపాకుల, తెలకపల్లి మండలం, నాగర్ కర్నూల్ జిల్లా

గిట్టుబాటు ధర కల్పించకపోతే ఉద్యమిస్తాం



పత్తి ధర తగ్గడంతో రైతులు కష్టాల్లో ఉన్నారు. ముఖ్యంగా ఈసారి ఎకరాకు మూడు క్వింటాల్‌కు మించి దిగుబడి రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం పత్తికి 12 వేలకు మించి ఖరారు చేయాల్సి ఉంది. ప్రారంభంలో సీసీఐ ద్వారా క్వింటాల్ ధర 7వేలకే కొనుగోలు చేశారు. దిగుబడి తగ్గింది. ధరలు పెంచక పోవడంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. దీంతో ఇంకా 50శాతం మంది రైతులు ఇంట్లోనే పత్తినిల్వలు ఉంచుకున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పత్తి ధరలు పెంచి రైతులను ఆదుకోవాలి.

– రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నాగర్ కర్నూల్‌జిల్లా

నేడు పాదయాత్ర

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, పెండింగ్ జీతాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం అన్నాసాగర్ నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ గౌడ్ నల్లవెల్లి కురుమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాదయాత్రలో జిల్లాలోని కార్మికులందరూ సంపూర్ణంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఉదయం 9:30 అన్నా సాగరకు చేరుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు .

పారదర్శకంగా పోలీస్ సెలక్షన్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పోలీస్ శాఖలోని కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల భర్తీ పరదర్శకంగా సెలక్షన్ జరుగుతుందని పోలీసు తెలిపారు. ఆదివారం స్థానిక స్టేడియం గ్రౌండ్స్‌లో ఉదయం 5.00 గంటల నుంచి దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభించారు. ఈ రోజు పురుష అభ్యర్థులకు జరిగిన పరీక్షలలో 1128 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, వెయ్యిమంది హాజరయ్యారు. వీరిలో 349మంది అభ్యర్థులు ఈవెంట్స్ పూర్తిచేసి తరువాతి పరీక్షకు అర్హత సాధించినట్లు వారు తెలిపారు. దేహదారుఢ్య పరీక్షకు సాఫీగా సాగేందుకుగాను ఎగ్జామ్స్ చీఫ్‌సూపరింటెండెంట్లు యోగేష్ గౌతం, ఎస్పీ నరసింహ ప్రత్యేకంగా పర్యవేక్షించినట్లు వారు తెలిపారు. సర్టిఫికెట్స్ వెరిఫికేషన్‌కోసం డీపీవో సిబ్బంది, ఇతర అధికారులు ఆయా ఈవెంట్ల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకుని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని చిన్నవార్వాల్ గ్రామానికి చెందిన వాలంటరీ రిటైర్డ్ వీఆర్వో శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాడీసీసీబీచైర్మన్ బుయ్యనిమనోహర్ రెడ్డి వారి పార్థివ దేహానికి నివాళులర్పించారు.వారికుటుంబసభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఎంఆర్ ఫౌండేషన్ తరఫున అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎమ్ఆర్ సభ్యులు,రాజ్ కుమార్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, దశరథ్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రూ. లక్షా ఆర్థిక సహాయం..

నవ తెలంగాణ- వెల్దండ

గత వారం తుమ్ములురు వద్దరోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని పోతేపల్లికి చెందిన బైకాని యాదయ్య, లింగారెడ్డిపల్లికి చెందిన రామస్వామి కుటుంబాలకు ఆదివారం మృతి చెందారు. మృతుల కుటుంబాలకు రుద్ర డెవలపర్స్ ఆధ్వర్యంలో రూ. లక్షా ఆర్థిక సాయం అందజేశారు. రుద్ర ఇన్ఫ్రా డెవలపర్స్ లో మార్కెటింగ్ మేనేజర్‌గా పనిచేస్తున్న యాదయ్య కుటుంబానికి రూ. 60 వేలు, రామస్వామి కుటుంబానికి రూ. 40 వేల ఆర్థికసాయం రుద్రడెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్, ఏడుపుల వెంకటేష్‌యాదవ్, ప్రా జెక్ట్ డైరెక్టర్ ఈదమోని నరేష్ యాదవ్, డైరెక్టర్స్ రాజేష్‌చారి, శ్రీనివాస్‌యాదవ్, మల్లేష్ యాదవ్ అందజేశారు.

పట్టణంలో అధునాతన క్రికెట్ స్టేడియం

- జీబీపీఎల్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ పట్టణంలో త్వరలోనే అధునాతన క్రికెట్ స్టేడియాన్ని నిర్మిస్తామని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వీ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ జయంతి సందర్భంగా.. జిల్లా క్రికెట్ స్టేడియంలో గోర్ బంజాబా ప్రీమియర్ లీగ్ (జీబీపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రి ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు ఆయన బ్యాటింగ్ చేశారు. అనంతరం మాట్లాడారు.. ప్రస్తుతం ఉన్న జిల్లా క్రికెట్ స్టేడియాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతోపాటు నూతనంగా అత్యంత అద్భుతంగా అన్ని హక్కులతో ఆధునిక క్రికెట్ స్టేడియాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్‌ను క్రీడాకారులకు స్వర్గధామంగా మారుస్తామన్నారు. గిరిజన సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కేంద్రంలో 2000 గజాల స్థలంలో బంజారా భవన్, సేవాలాల్ విగ్రహ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గిరిజన విద్యార్థులకు వసతి గృహం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, గురుకులాలు ఏర్పాటు చేశామన్నారు. రూ. 12 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో బంజారా భవన్‌లో ఏర్పాటుచేసిన సేవాలాల్ విగ్రహాన్ని ప్రతి గిరిజనుడు చూడాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీనర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న మున్సిపల్ వైస్‌చైర్మన్ గణేష్ కౌన్సిలర్లు బంజారా నేతలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేయండి

- టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేష్ ముదిరాజ్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

కలసికట్టుగా ముందుకెళ్లాలని రాహుల్ గాంధీ ఇచ్చిన సంకేతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజ కవర్గ ఇన్చార్జ్ రమేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి టీపీసీసీ నేతలు రమేష్‌ముదిరాజ్, జంగయ్య యాదవులు హాజర య్యా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ నిర్వహించిన యాత్రకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలం పెరిగిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ మంచి ఫలితాలను చూడబోతుందని తెలిపారు. అదే తరహాలో ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలను గెలుచుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ప్రజల్లోకి వెళ్లడానికి సులువుగా ఉందని నాయకులు ముఖ్యంగా కలిసికట్టుగా వెళితే మంచి ఫలితాలు వస్తాయని ఆయన తెలిపారు ఈ కార్యక్ర మం ఈ సమా వేశంలో టీపీసీసీ నేతలు మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్, ఉబేదుల్లాకొత్వాల్, సంజీవ ముదిరాజ్ వినోద్‌కుమార్, ప్రదీప్‌కుమార్‌గౌడ్, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీహరి, వసంత, బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సురక్ష పోలీసు కళాబృందం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

భూత్పూర్ మండల వ్యాప్తంగా ఎస్పీ ఆదేశాల మేరకు సురక్ష పోలీస్ కళాబృందాల చేత ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు ఏఐఎస్ఐ లు కృష్ణయ్య సుదర్శన్ రెడ్డిలు తెలిపారు. ఆదివారం భూత్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శేర్‌పల్లిలో సురక్ష పోలీసు కళాబృందం వారి సామాజిక అవగా హన నిర్వహించారు. బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్ లభిస్తుందన్నారు. పోలీసు కళా బృందం సభ్యులు మాటలు, పాటల ద్వారా వివరించారు. మన దేశంలోని యువత స్వయంకృషితో అత్యున్నతస్థాయికి ఎదుగుతున్న విషయం చూస్తూనే ఉన్నామని, అటువంటివారి స్ఫూర్తితో విద్య వైపుగా మన గ్రామీణ యువత దృష్టి సారించి, తలిదండ్రులకు, పుట్టిన ఊరుకు పేరుప్రతిష్టలు తీసుకురావాలని స్ఫూర్తినిచ్చారు. చిన్న వయసులో ప్రేమ అంటూ చెడు ఆలోచనలు, అలవాట్లతో మనమెప్పటికీ ఎదగలేమని, ఒక ఉత్తమమైన లక్ష్యాన్ని నిర్దేశం చుకుని ముందుకెళ్లాలని పోలీస్ కళాబృందం సభ్యులు ఆటపాటల ద్వారా సూచించారు. పిల్లలను ఉత్తమ మార్గం వైపు నడిపించేందుకు తల్లిదండ్రులు, కుటుంబ పెద్దలు సమయం కేటాయించడం, శ్రద్ధ తీసుకో వడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేర్‌పల్లి సర్పంచ్ శేఖర్‌తోపాటు గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్ పుష్పలత పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్



నవ తెలంగాణ- మిడ్జిల్

కేసీఆర్ కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని అవినీతి కుంభకోణంలో కూరుకుపోయిన టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేశ్వర్, జడ్చర్ల నియోజకవర్గ మహిళ నాయకురాలు త్రిపుర సుందరి అన్నారు. ప్రజా గోస బీజేపీ భరోసా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆదివారం మండలంలోని అయ్యవారిపల్లిలో శక్తి కేంద్రం కార్నర్ సమావేశంలో భాగంగా ముఖ అతిథిగా పాల్గొని మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు రైతులకు ఉచిత ఎరువులు అందిస్తామని హామీ ఇచ్చి రైతులను మోసం చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంబడే పేదలకు డబల్‌బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి ఇప్పటివరకు ఎవరికి కట్టి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చి దళితులను మోసం చేశారని, అవినీతి, నియంతృత్వ, కుటుంబపాలన కొనసాగిస్తూ, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని సీఎం కేసీఆర్‌పై మండిపడ్డారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మన భారత ప్రధాని నరేంద్ర మోదీజీ నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని వివిధ స్కీం తీసుకొచ్చారని పూర్తిగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లెతిరుపతి, బీజేపీ మండల అధ్యక్షుడు కావలి నరేందర్, శక్తికేంద్రం ఇన్చార్జ్ బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బూత్ అధ్యక్షుడు భీమయ్య, నాయకులు బాలరాజ్, శేఖర్, హుస్సేన్, చాకలి పద్మమ్మ, కోస్గి జంగమ్మ, కటికశీను, శేఖర్, రాఘవేందర్, శివ, ఆంజనేయులు, గణేష్, మల్లేష్, సురేష్, కృష్ణయ్య, రాములు, రామచంద్రి, రాజు, శ్రీశైలం పాల్గొన్నారు.

కనుల పండువగా శివపార్వతుల కల్యాణం

మిడ్జిల్: మండలంలోని వేములలో శివరాత్రి సందర్భంగా శివాలయంలో ఆదివారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వ హించారు. గ్రామస్తులు భక్తులు భక్తిశ్రద్ధలతో కల్యాణంలో పాల్గొన్నారు. ఈ కా ర్యక్రమంలో ఆలయ చైర్మన్, స్థానిక సర్పంచ్ జంగయ్య, కాంగ్రెస్ జడ్చర్ల నియో జకవర్గ సమునయకర్త అనిరుద్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, భాస్కర్‌రెడ్డి, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారాని కృషి : మంత్రి శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

పట్టణంలోని సమస్యల పరిష్కారాని కృషిచేస్తానని మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అన్ని వార్డులలో సమస్యల పరిష్కారం కోసం పాలకొండ నుంచి మంత్రి వాడు పర్యట నలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.. అనంతరం పాలకొండ, ప్రేమ్ నగర్‌కా లనీల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. వీధుల వెంట వృద్ధులు, యువత, మహిళలతో మాట్లాడుతూ మంత్రి ముందుకు కదిలారు. ఆసరా పింఛన్ లబ్దిదారులు మంత్రిని కలిసి తమ సంతో షాన్ని వ్యక్తం చేశారు. ఎక్కడకక్కడ ప్రజల నుంచి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. హైదరాబాద్ మణికొండ స్థాయిలో పాలకొండ అభివృద్ధి చెందిందని, గతంలో ఏమాత్రం డిమాండ్ లేని భూములు ఇప్పుడు కోట్లాది రూపాయల విలువ చేస్తున్నాయని తెలిపారు. పాలకొండలో ఒక్క ఇంటిని కూల్చకుండా రోడ్డు విస్తరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు. మినీట్యాంక్ బండ్ విశాలమైన రోడ్లు, మంచి నీటి సౌకర్యం డ్రైనేజీ వ్యవస్థ, వీధి వ్యాపారులకు షాపులు, మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు సహా అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. హైదరాబాద్ స్థాయిలో అభివృద్ధి చేయడంతో స్థానికులే కాకుండా పొరుగు జిల్లా ప్రజలు పట్టణంలో నివసించేందుకు ఆసక్తి చూపేస్థాయి ఎదిగామని తెలిపారు. కేవలం ఎన్నికల అప్పుడు కులం, మతం పేరుతో రాజకీయం చేస్తూ ఓట్లు దం డుకున్నారని ప్రయత్నం చేసే కొందరు నాయకులు అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే కుట్రలు చేస్తారని... ఇలాంటి వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు ఏమాత్రం పట్టించుకోని నాయకులు నీచపు రాజకీయాలకు పాల్పడుతుంటారని ఆయన పేర్కొన్నారు. ప్రేమ్‌నగర్‌కు చెందిన మోబిన్ అనే యువకుడు అనారోగ్యంతో తీవ్ర అపస్మారక స్థితిలోకి వెళ్తే పేదరికం కారణంగా తాము ఏమి చేయలేమని యువకుడి తల్లిదండ్రులు సైతం వదిలేసి వెళ్లారని.. సమాచారం తెలిసిన తను వెంటనే అంబులెన్స్ ద్వారా హైదరాబాద్ తరలించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కొన ఊపిరితో ఉన్న యువకుడి ప్రాణాలు కాపాడమని మంత్రి గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు వైద్యపరంగా ఎలాంటి సాయం కావాల్సి వచ్చినా... 24 గంటలు అందుబాటులో ఉండి సేవచేస్తానని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజివెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్లు నరేందర్, కిషోర్ కుమార్, బాలీశ్వరి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకట రాములు, పాషా పాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, జగపతిరావు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఛత్రపతిశివాజీ జయంతి



నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతిని అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ రాజకీయ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భరతమాత ముద్దుబిడ్డ, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడని, ధైర్యానికి, దేశభక్తికి, ధీరత్వానికి మారి పేరు శివాజీ మహారాజ్ అని వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ చంద్రకళ నరేష్, బీజేపీ రాష్ట్ర నాయకులు కేవీ రాములు, ఎంపీటీసీ బాలయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, రామచంద్రారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ప్రభునాయక్, జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణ, గుండాల చెన్నప్ప, జంగల్ల వెంకటయ్య, పసుల శీను, భీమయ్య పాల్గొన్నారు.

మిడ్జిల్: న్యాయం కోసం, ధర్మంకోసం, నిరంతరం పనిచేసిన నాయకుడు ఛత్రపతి శివాజీ అని టీఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వాడియాలలో ఆయన శివాజీ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధులగుండా తిరుగుతూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, శ్రీనివాసులు,శంకర్, బొర్రా రవికుమార్, లక్ష్మణ్, రాము, ప్రమోదు, రమేష్, కళ్యాణ్, ఉదయ్‌కుమార్, వినోద్, సురేష్, వంశీ, మల్లేష్ పాల్గొన్నారు.

రాజాపూర్ : మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన వీరుడు ఛత్రపతి శివాజీ అని డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ సుశీలరమేష్‌నాయక్ పేర్కొన్నారు. శివాజీ జయంతి సందర్భంగా ఆదివారం మండలంలోని శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బచ్చిరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, మండల కో- అల్తాఫ్ బేగ్, టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శినరహరి, జగన్‌నాయక్, వనపర్తి సత్తయ్య, అచ్చయ్య, నారాయణరెడ్డి, కిషన్ జి, బాలరాజ్, వెంకట్రావు, బాబులాల్, రాజేష్, బాలాజీ, లక్ష్మణ్, నరేందర్, రాజు, అరుణ్ పాల్గొన్నారు. రాజపురం మండలంలో తిరుమలాపూర్‌లో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, స్థానిక సర్పంచ్‌మహేశ్వరి, మహిపాల్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రజినిజగన్‌నాయక్, మాజీ సర్పంచ్ రామకృష్ణగౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో..



రాజపూర్‌లో



కోయిలకొండ గట్టును సందర్శించిన ఆరోగ్య వాకింగ్ సభ్యులు

కొత్తకోట : కొత్తకోట కు చెందిన ఆరోగ్య వాకింగ్ సభ్యులు దాదాపు 50 మంది కోయిలకొండ గట్టును ఆదివారం సందర్శించారు. ఉమ్మడిమహబూబ్ నగర్ జిల్లాలోని చారిత్రత్మక ప్రదేశాలను సందర్శించి ఇక్కడి చరిత్ర, విశేషాలను తెలుసు కోవాలనే ఆకాంక్షతో ఇప్పటికే జిల్లాలోని ఐదు కొండలను సందర్శించినట్లు ఆరోగ్య వాకింగ్ సభ్యుడు శేఖర్ గౌడ్ తెలిపారు. ఇదే కోరికతో సభ్యులు కోయిల కొండను సందర్శించి ఇక్కడి విశేషాలను తెలుసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ సభ్యులు నాగేష్ సాగర్, మెగా రెడీ, చిన్న, కృష్ణ, గోపి, జగన్, పాండు, శ్రీను , రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు కామ్రేడ్ నరసింహ వర్ధంతి సభ

వీపనగండ్ల : కామ్రేడ్ నరసింహ 32వ వర్ధంతి సభను మంగళవారం వీపనగండ్లలో నిర్వహిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి , మండల కమిటీ సభ్యులు, సంగినేనిపల్లి సర్పంచ్ ఆర్ మౌలాలీ, ఎం కృష్ణయ్య, మహ బూబ్ పాషా, మురళిలు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వర్ధంతి సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ,మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ,సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల సీపీఎం పార్టీ శాఖ కార్యదరులు , ప్రజా సంఘాల నాయకులు , కార్యకర్తలు, మేధావులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని వర్ధంతిసభను జయప్రదం చేయాలని కోరారు.

అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఆంజనేయులు



వీపనగండ్ల : పశ్చిమ బెంగాల్లో రాష్ట్రంలోని హౌరా లో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ పదో మహాసభలో వనపర్తి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘంప్రధాన కార్యదర్శి మేకల ఆంజ నేయులు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. దీంతో జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కావడం పట్ల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ, ప్రజా సంఘా ల నాయకులు పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన మేకల ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధి పథకంలో పని దినాలు పెంచా లన్నారు. కూలీల వేతనాలు పెంచాలని, ఫీల్డ్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేయాలని, ఉపాధి సిబ్బందికివేతనాలు పెంచాల న్నారు. ఉపాధి పథకానికి నిధులు కేటాయిం చాలని తదితర డిమాండ్ల సాధనకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి

పెద్దమందడి : పెద్దమందడి మండలకేంద్రంలో మహాశివరాత్రి వారోత్సవాలో భాగంగా ఆదివారం శివాలయం ఆలయంలో అంగరంగ వైభవంగా శివ పార్వతి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ధర్మకర్త కొండన్న దంపతులు, గొల్ల గోపాల్ దంపతులు, కురుమయ్య దంపతులు పాల్గొని అభిషేకం,హెూమం, కల్యాణోత్సవం నిర్వహించారు. వేదమంత్రా లతో భాస్కర్ శర్మ కల్యాణం జరిపించారు. అనంతరం వీరమొని కృష్ణయ్య, గొల్ల గోపాల్‌లు అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పా ల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలోని మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, జయ రాములు, పాల్గొన్నారు.

అన్నదానం..

వీపనగండ్ల : మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలకేంద్రంతో పాటు తూముకుంట,కల్వరాల, గోవర్ధనగిరి తదితర గ్రామాలలో శనివారం రాత్రి శివపార్వతులకు ప్రత్యేకపూజలు నిర్వహించి కల్యాణాన్ని నిర్వహి ంచారు. ఆదివారం గోవర్ధనగిరిలో గ్రామానికి చెందిన తాండ్ర రేవతమ్మ , కృష్ణమోహన్‌రావు ఆర్థికసాయంతో అన్నదానం నిర్వహించారు.

శివపార్వతుల కల్యాణం

నర్వ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని రాయికోడు, పాతర్చేడు, లంకాల,రాంపూర్, పెద్దకడుమూరు, ఉండే కోడ్, కల్వాల తదితర గ్రామాల్లో మహాశివరాత్రి సందర్భగా శివపార్వతుల కల్యాణో త్సవంను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు శివపార్వతుల ప్రతి మలను గ్రామాల్లో భజన భాజా భజంత్రీలతోఊరేగించారు. కార్యక్రమంలో ఆ గ్రామాల పెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

రథోత్సవంలో గంగోళ్ల రంజిత్‌కుమార్

ధరూర్ : మండలంలోని కోతులగిద్దలో మహాశివరాత్రి సందర్భంగా జరిగిన రథోత్సవంలో పాల్గొన్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొం గళ్ల రంజిత్‌కుమార్ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, దరూర్ మండల అధ్యక్షుడు నెట్టెం పాడు గోవిందు, ఉపాధ్యక్షుడు మునెప్ప, కార్యదర్శి రాము,మల్దకల్ మండల అధ్యక్షుడువిష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, నాయకులు రంగస్వామి, భూ పతి నాయుడు, సుదర్శన్,అంజి లతోపాటు గ్రామ నాయకులు వీరేష్,అంజి రామకృష్ణ, హెచ్. కృష్ణ, రాము, కృష్ణ, ఆంజనేయులు, జమ్మన్న పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ



ఉండవల్లిలో..

అలంపూర్ : అలంపూర్, పోలీస్ స్టేషన్‌ను ఆదివారం ఎస్పీ కె. సృజన సందర్శించారు. ఈ సందర్భ ంగా పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, స్టేషన్ పరిసరాలను, పలు రికార్డుల ను, వాహనాల పార్కింగ్, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్, లాక్ అప్ రూమ్‌లను పరిశీలి ంచారు. ఆయా కేసు లలో పట్టుబడ్డ వాహనాలను కోర్టు అనుమతి తీసుకొని వాహన యజ మానులకు అప్పగించాలని సూచించారు.స్టేషన్‌లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరి యర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్సను తనిఖీ చేశారు. మహిళ అధికారులకు రెస్ట్ రూమ్ సౌకర్యాలను అడిగి తెలుసు కున్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు. వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ సిబ్బందితో మాట్లా డుతూ స్టాఫ్‌కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్క రించుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ సీఐ సూర్య నాయక్, ఎస్సైలుమహేందర్, బాలరాజు, గోకారి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉండవల్లి: మండల పరిధిలో 44వ జాతీయ రహదారి విస్తీర్ణం ఎక్కువగా ఉన్నదని తెలంగాణ రాష్ట్రం సరిహద్దు ప్రాంతం ఉన్నందున రోడ్డు ప్రమాదాలుజరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్పీ సృజన పోలీసు అధికారులకు తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి జరిగినరోడ్డు ప్రమాదంలో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బొలెరో వాహనం అతివేగంగా రావడంతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందినట్లు సీఐ సూర్యనారాయణ ఎస్పీకి వివరించారు. బాధితుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రోడ్డు వెంబడి ప్రమాద సంఘటనలు గుర్తిం చి నియంత్రిక సూచిక బోర్డు ఏర్పాటుచేయాలని పోలీస్‌శాఖకు ఆదేశిం చారు.అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. సీజ్‌వాహనాలను కోర్ట్‌ఆర్డర్‌తో అందజేయాలని వారు తెలిపారు. పోలీస్ శాఖ ప్రజల పట్ల ప్రమాదం ఉండాలని. ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలు తీసుకోకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ సూర్య నారాయణ,ఎస్సైబాలరాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక లహరి గార్డెన్‌లో నూతనంగా ఫోటోగ్రాఫర్ల తాలూకా కమిటీనిఎన్నుకున్నారు అధ్యక్షుడిగా తూముల రాఘవులు, ప్రధాన కార్యదర్శిగా బెల్లం నర్సిహ్మ , కోశాధికారిగా ఎత్తపు శివను , నాగర్కుర్నూల్ తాలూకా ఫోటో గ్రాఫర్స్ కలిసి జిల్లా కమిటీఆధ్వర్యంలోఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మాట్లా డుతూ ప్రతి ఫోటోగ్రాఫర్‌కి అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీని వాసులు, జిల్లా అధ్యక్షుడు నేతాజీ గౌడ్ , జిల్లా కమిటీ సభ్యులు తాలూకా కమిటీ సభ్యులు, సీనియర్ ఫోటోగ్రాఫర్స్, ఫోటో గ్రాఫర్లు పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించాలి : పీడీఎస్‌యూ

ధరూర్ : హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి. మెస్,కాస్మెటిక్ చార్జీలు పెంచాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ మాజీ జిల్లా అధ్యక్షుడు గంజిపేట రాజు,ప్రస్తుత జిల్లా అధ్యక్షులు వంశీ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి మురళీ డిమాండ్ చేశారు. ఆదివారం పీడీఎస్‌యూ బృందం గద్వాల జిల్లా కేంద్రంలోని బీసీ ఎస్సీ హాస్టల్స్ సందర్శించింది. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ధరలకు అనుగుణంగా మెస్, కాస్మెటిక్ ఛార్జీలుతక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడ్తామని, జిల్లాలో సంక్షేమ భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా నాయకులు మన్యం, మనోహర్, రాజు కుమార్,సురేంద్ర,కోళ్ళ రాజు,కళ్యాణ్, రవి పాల్గొన్నారు.

వైభవంగా శివాజీ జయంతి

పెబ్బేరు : భారతదేశంలో సమానత్వాన్ని పెంపొందించి తన రాజ్యపాలనలో కులాలు, మతాలకు అతీతంగా అధికారాన్ని, సంపదని సమానంగా పంచి బహు జన రాజ్యం అంటే ఏ విధంగా ఉండాలో చాటి చెప్పిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజు అని బీఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ సత్యం సాగర్ అన్నారు.ఆదివారం శివాజీ జయంతిని పురస్కరించుకొని బహుజన సమాజ్ పార్టీ పెబ్బేరు మండల శాఖ ఆధ్వర్యంలో సుభాష్ చౌక్‌లో ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కో ఆర్డినేటర్ సత్యం సాగర్, జిల్లా ఇన్‌చార్జి గణపురం కృష్ణ మాట్లాడుతూ చత్రపతి శివాజీ చరిత్రను వక్రీకరించి ఆయనను ఒక మతానికి పరిమితం చేసి మిగతా మతాలకు వ్యతిరేకంగా పరిచయం చేసే కుట్రలను తిప్పి కొట్టాలని నిజమైన బహుజన రాజ్య స్థాపకుడు శివాజీ మహారాజ్ అని గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి చాటి చెప్పాల్సిన అవ సరం ఎంతైనా ఉందని ఆ బాధ్యతను బీఎస్పీ కార్యకర్తలు గ్రామస్థాయిలో చరిత్ర ను చెప్పాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల కన్వీనర్ గుడిసె రాంబాబు, మహిళా కన్వీనర్ బండారి సుజాత, జిల్లా కార్యద ర్శి బహుజన రమేష్, నాయకులు గంధం అరుణ్ కుమార్, మనోహర్, విజయ్, వెంకటయ్య ,ఆనంద్, ఆంజనేయులు, గౌతమ్ , లోకేష్, చరణ్, నచ్చకేత తదితరులు పాల్గొన్నారు.

శివాజీకి ఘన నివాళి..

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ హాజరై శివాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ శివాజీ స్వతంత్రంగా రాజ్యా లను ఏర్పాటు చేసుకున్న మహెూన్నత వ్యక్తి అని పేర్కొ న్నారు.ఆలయ కమిటీ సభ్యులు మున్సిపాలిటీ పాలక వర్గాన్ని సన్మానించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ్ భాస్కర్‌రెడ్డి , మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీది శ్రీనివాసులు, భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు రవికుమార్ యా దవ్ తదితరులు పాల్గొన్నారు.

శోభయాత్ర ..

ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీలోని ఆరో వార్డు లో జ్యోతిర్లింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ ఉత్సవంగా ప్రారంభమైన శోభయాత్ర వైభవంగా నిర్వహించారు. బీసీ కాలనీ నుంచి గాంధీ చౌ రస్తా వరకు శోభయాత్ర నిర్వహించారు.అలాగే మండ లంలోని రేచింతలలో పురవీధుల గుండా యువజన సంఘ వాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనం తరం బస్సు చౌక్ దగ్గర శివాజీ పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్ర మానికి పట్టణ ప్రము ఖులు చైర్మన్ గాయత్రి రవికుమార్ ,వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ,బీఆర్ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్, వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహన ర్యాలీ..

పెద్దమందడి : మండల కేంద్రంతో పాటు మద్దిగట్ల గ్రామంలో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాశివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. శివాజీ మహారాజ్‌కు జేజేలు పలికారు. అనం తరం గ్రామస్తులు, యువకులు, ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో యువత మంచి మార్గంలో నడుస్తూ, ఆదర్శ ప్రాయంగా, సత్ప్రవర్తనతో మార్గదర్శకంగా మెలగాలని సూచించారు.



పెబ్బేరులో..



పెద్దమందడిలో..




ఆత్మకూరులో



పెద్దమందడిలో..

పులిగుట్ట మైనింగ్ పనులను నిలిపివేయాలి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జీ. మధుసూధన్‌రెడ్డి



కొత్తకోట : అమడబాకుల పులిగుట్టలో జరుగుతున్న మైనింగ్ పనులను ఆపాలని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మండలం అమడబాకుల గ్రామ సమీపంలోని పులిగుతంతంతంతంతంతట్ట వద్ద జరుగుతున్న క్వార్జ్ మైనింగ్ పనులను గ్రామస్తులతో కలిసి జీఎంఆర్ పరిశీలించారు. మైనింగ్ పనుల వల్ల స్థానిక రెసిడెన్షియల్ స్కూల్ కు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు జీఎంఆర్ వద్ద ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనింగ్ పనుల వల్ల పులిగుట్ట ప్రాంత ంలో దాదాపు 500 పైగా నెమ్మళ్లు కనిపించకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2002లో మైనింగ్ కు అనుమతులు తీసుకొని అప్పుడు పనులు మొదలు పెట్టడంతో ఆనాడే గ్రామస్తులు అడ్డుకో వడంతో మైనింగ్ పనులు నిలిచిపోయాయని అ న్నారు. తిరిగి కాంట్రాక్టర్ ఇన్ని సంవత్సరాలకు తప్పు డు పత్రాలతో స్థానికంగా కొంతమంది అధికారులు, స్థానిక ఎమ్మెల్యే సహాయంతో ఇప్పుడు లైసెన్స్ రెన్యూ వల్ చేసుకుని మైనింగ్ చేపట్టారని పేర్కొన్నారు. క్వార్జ్ మైనింగ్ జరుగుతున్న ప్రాంతానికి సమీపంలో ఎనుగుంట రిజర్వాయర్, మోడల్ స్కూల్ ఉన్నాయని తెలిపారు. మైనింగ్ పనుల కారణంగా పర్యావరణ సమతుల్యంలోపించే అవకాశం ఉందని ఆరోపి ంచారు. ఏనుగు గుట్ట గుట్ట రిజర్వాయర్కు పగుళ్లు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏనుగు గుంట రిజర్వాయర్ ప్రమాదం జరిగితే 5వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు ప్రశ్నార్థక మవుతుందని వాపోయారు. దీంతో 500మంది మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి కరువు అవుతుందని అన్నారు. తక్షణమే మైనింగ్ పనుల ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అనుమతులపై చట్టరీత్యా కోర్టుల ద్వారా మైనింగ్ పనులు ఆపే వరకు కృషి చేస్తానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అమడబాకుల గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఛతపతి శివాజీ జయంతి

మరికల్: మండలకేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ కుసూరు రవి , కుమ్మరి రాజు, ఆధ్వర్యంలో మండలంలోని తిలేర్ , ఎక్లాస్పూర్ గ్రామ ంలో, ఛత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా తీలేర్ సర్పంచి రేవత్తమ్మ, మరికల సర్పంచ్ కే గోవర్ధన్ ,రాజేష్ ,కొప్పె మల్లేష్, యువక మండల మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, బజరంగదళ్ ,విశ్వహిందూ పరిషత్, కార్యవర్గ సభ్యులుఎక్లాస్పూర్ అధ్యక్షులు ప్రభాకర్, చత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ వ్యవస్థాపకులు బండారి బాలకృష్ణ, అధ్యక్షుడు పట్టి నరేష్ ,సెక్రటరీ బోయ విష్ణు, సలహాదారులు బాబు రావు, మండలంలోని వివిధ గ్రామాల్లో శివాజీ జయంతి నిర్వహించారు.

ఘన నివాళి..

గట్టు : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలోని బీఎస్పీ గట్టు మండల అధ్యక్షుడు వాసు ఆధ్వర్యంలోని శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీరేష్, రాజు, తిరుమలేష్, నరప్ప శ్రీకాంత్, కుమార్, నాగరాజు పాల్గొన్నారు

శోభయాత్ర..

ధరూర్ : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని గద్వాల జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, శంభూనాథ్ మఠం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి శోభయాత్రను ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీమన్నారాయణ టీ.శ్రీను కృష్ణ జములమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ అభిలాష్, నాయకులు జమాన్ సింగ్, నర్సింహులు, గోనెగండ్ల జగదీష్ ,నర్సింహా, ఆచారి గాంధీ, వడ్డేకృష్ణ ,వీరేష్ , యూత్ సభ్యులు, అరెకటిక సంఘం నాయకులు, టీఆర్ఎస్, బండల వెంకట్‌రాములు. రామాంజనేయులు పాల్గొన్నారు.

మాగనూర్ : మండలంలోని వర్కూర్, నేరడగలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నారాయణపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి శ్రీహరి. చిన్నారులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లారెడ్డి మాగనూర్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, రామకృష్ణ రెడ్డి, వైస్ ఎంపీపీ తిప్పన్న, శివరాజ్ రెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణ, నాగేందర్, నారాయణ, గోవర్ధన్, మోగులప్ప, బుజ్జప్ప, భీమప్ప, రవి, బహుమతుల ప్రదాత భాస్కర్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం



ఉండవల్లి : అర్ధరాత్రి జాగరణ చేసి తిరిగి వచ్చే ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జరిగి అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందారు. అందరూ 16ఏళ్లలోపు న్న యువకులే. శివరాత్రి జాగరణ ఉత్సవాలను ముగించుకొని వస్తుండగా ఎదురుగా బొలేర వాహనం వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వాహనంపై ఉన్న ముగ్గురు యువకులు చెందారు. విషయం తెలుసుకున్న ఎస్సై బాలరాజు అక్కడికి చేరుకొని సంఘటన వివరాలపై ఆరాతీశారు. వివరాల్లోకి వెళితే. మానపాడు మండలం పరిధిలోని కొరిపాడులోని సాయిగౌడ్ , రఫీ , శేఖర్‌లు ద్విచక్రవాహనంపై శివరాత్రిఉత్సవాల్లో భాగంగా అల్లంపూర్ పుణ్యక్షేత్రానికి దర్శనం కోసంవెళ్లారు. ఉపవాసాలతో వెళ్లి రాత్రి వరకు అక్కడనే వేచి ఉండి. అర్ధ రాత్రి వేళ తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం అలంపూర్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి అనంతరం మృత దేహాలను కుటుంబసభ్యులకు అందజేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం : ఎమ్మెల్యే అబ్రహం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటానని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. ఆదివారం అలంపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షించి పోస్టుమార్టం రిపోర్టు తొందర అందజేయాలని వైద్యులకు సూచించారు. మృతి చెందిన కుటుంబాలు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు.శివరాత్రి సందర్భంగా ఇటువంటి సంఘటన చోటు చేసుకోవడం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.అనంతరం పోస్టుమార్టం నిర్వహించి శవాలను బంధువులకు అప్పగించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని అంత్రక్రియలు పూర్తి చేశారు.

సిలిండర్ పేలి.. వృద్ధురాలి మృతి

ధరూరు : సిలిండర్ పేలి వృద్ధురాలు కోడి ముక్కు కిష్టమ్మ (55)మృతి చెందిన సంఘటన జోగులంబ గద్వాల జిల్లాలోని గద్వాల మండలంలోని కొండ పల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం 11గంటల ప్రాంతంలోని జీవనం కొనసాగిం చుకొనుటకు కొత్తగా వేసుకున్న గుడిసెలో పాలు పొంగిద్దామని అందరూ వెళ్దామని వెళ్లారు. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో వృద్ధురాలు వంటలు చేసుకుందామని గ్యాస్ సిలిండర్‌ను ఓపెన్ చేయ డంతో మంటలు చెలరేగాయి. దీంతో వృద్ధురాలు సజీవదహనమైంది. గుడిసె కాలిబూడిదయ్యింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల్ ఏరి యా హాస్పిటల్‌కి తరలించారు. పోస్టుమార్టం అనంతరం కొండపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలి



పెబ్బేరు : అత్యాచారానికి గురైన చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని జిల్లా కార్యదర్శి లక్ష్మి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్లరాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఐద్వా జిల్లా కమిటీ తరపున ఆర్థికసహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పె బ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని ఆరేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసిన వా రిని కఠినంగా శిక్షించి బాలిక కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఇట వల కాలంలో దేశం,రాష్ట్రంలో బాలికలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. చిన్నారికి ఫస్ట్ క్లాస్ నుంచి పీజీ వరకు ఉచితంగా చదువును అందించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇచ్చే విధంగా చూడాలన్నారు. కుటుంబానికొ ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆర్ఎన్ రమేష్ ,అవజ్ ,జిల్లా కార్యదర్శి ఖాజా , జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల పాల్గొన్నారు.

బైక్ పైనుంచి పడి.. వ్యక్తి మృతి



వీపనగండ్ల : బైక్ పైనుంచి పడి..వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గోవర్ధ నగిరి గ్రామ సమీపంలో ఆదివారం చోటుచే సుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కొల్లాపూర్ మండలం రాంపురం గ్రామానికి చెందిన ఖాదర్ (32) బైక్ పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడి పక్కనే ఉన్న పంట కాలువ గైడ్వాల్లో పడి వ్యక్తి మృతి చెందాడు. ఖాదర్‌తన కుమారుడితో కలిసి పెళ్లి పత్రికలు పంచడానికి పెబ్బేరు మండలం అయ్యవారిపల్లికి వెళ్లి తిరిగి రాంపురం బయలుదేరి వెళ్తున్న సమయంలో గోవర్ధనగిరి సమీపంలో బైక్ పై వెనుకాల కూర్చున్న తండ్రి ఖాదర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్ నడుపుతున్న కుమారుడి చేతు లకు తీవ్ర గాయాలు గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రదేశంలో అనేకసార్లు కారు, బైక్‌లపై ప్రయా ణిస్తుండగా ప్రమాదశాత్తు కిందపడి కొందరికి గాయాలు కాగా మరికొందరు మృత్యువాత పడిన సంఘటనలు లేకపోలేదని తెలిపారు.ఈ ప్రదేశంలో మూలమలుపు కావడంతో వాహనదారులుపలు ప్రమాదాలకు గురవు తున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. మూల మలుపును సరిచేయాలని పలుమార్లు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికా రులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామస్తుల రాస్తారోకో..



గోవర్ధనగిరి నుంచి వెలగొండ వెళ్లే మధ్యలో మూలమలుపు రహదారిని సరిచేయాలని డిమాండ్ చేస్తూ సంఘటన స్థలంలో గ్రామస్తులు అరగంటసేపు వాహనాలను నిలిపి రాస్తారోకో నిర్వహించారు.

వివాహ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్

ధరూర్ : జిల్లా కేంద్రంలోని టీ.టీడీ కళ్యాణ మండపంలో జరిగిన గంగూర్ వారి రిసెప్షన్ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోనెగండ్ల జగదీష్, వడ్డేకృష్ణ, బీ.వీరేష్, నర్సింహ ఆచారి, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
సోమవారం 20 ఫిబ్రవరి 2023

దేవాలయానికి రూ. 5లక్షల విరాళం..



నవతెలంగాణ - ఊరుకొండ

మండలంలోని మాదారంలోని సీతారామలయానికి ఆలయకమిటీ, గ్రామ నాయకుల కోరికమేరకు ఆలయ పునర్నిర్మాణ అభివృద్ధికోసం కబడ్డీ, కరాటే అసోసియేషన్ జిల్లా చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి రూ.5లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. ఆదివారం తక్షణ విరాళంగా రూ. 2లక్షల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు గ్రామ పెద్దల కు అందజేశారు. అనంతరం ఆలయ వద్ద శివరాత్రి సందర్భంగా అన్న దా నం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మండల ప్రజా ప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, మాదారం గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ- కల్వకుర్తి

సంత్ సేవాలాల్ మహారాజు గిరిజనుల అభ్యున్నతి కోసం ఎంతో కృషిచేసి వారి ఆరాధ్య దైవంగా మిగిలిపోయారని ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని హరిహర టౌన్ షిప్ లో ఆదివారం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కసిరెడ్డి తోపాటు స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ సత్యం, కడ్తాల్ జెడ్పిటిసి హనుమా నాయక్ తదితర ముఖ్య నాయకులు పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మికవేత్త అని కొనియాడారు. చిన్న వయసులోనే గిరిజన జాతి కోసం ప్రాణాలు అర్పించారని ఆయన బతికి ఉంటే గిరిజన జీవితాలలో మరింత మార్పు ఉండేదని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం గిరిజనులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లయ్య నాయక్, దేవీలాల్ చౌహన్, చందు నాయక్, హనుమా నాయక్, నిరంజన్ నాయక్, రాములు నాయక్ తో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వనం ఝాన్సీ రాణికి ఘన నివాళి



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక రాష్ట్ర సాధనలో వనం ఝాన్సీ రాణి పోషించిన పాత్ర మరువలేనిదని అని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కోట కిషోర్ అన్నారు. ఆదివారం అచ్చంపేటలోని పద్మశా లి కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన వనం ఝాన్సీ రాణి వర్ధంతి కా ర్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు బిడ్డ అయన మహిళా బీజేపీ జాతీయ నాయకురాలు వనం ఝాన్సీరాణి రాజకీయాలలో తనకంటూ ఒక ముద్ర వేసుకున్నారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో చేసిన కృషిని, కీలకపాత్ర పోషించి ప్రజలలో సుస్థిర స్థానం ఏర్పరచు కున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘాల అధ్యక్షుడు పులిజాల శ్రీనివాసులు, వనం పర్వతాలు, దాసపత్రి శకుంతల, మ్యాకల సత్యనారాయణ, గంజి సుధాకర్, పులిజాల సాహితి, చిలువేరు శ్రా వణి, ఓబీసీ బీజేపీ నాయకులు మండికారి బాలాజీ, రంగినేని రవీందర్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో షబ్-ఏ-మెరాజ్

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని జామా మసీద్‌లో శనివారం రాత్రి షబ్ ఏమేరాజ్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ప్రత్యేక నమాజ్ అనంతరం ఖతంఖురాన్, నాతేపాక్‌తో షబ్ ఏ మేరాజ్ జల్సా ప్రారం భమైంది. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన దారుల్ మారిఫ్ హజరత్ అల్లామా డాక్టర్ ముఫ్తీ మహమ్మద్ షర్ఫుద్దీన్ ఖాదిరి నిజామి సబ్ ఏ మేరాజ్ ప్రాముఖ్యతను వివరించారు. మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దేవుడిని దర్శించుకోవడానికి వెళ్లిన విధానాన్ని ఖురాన్ ఆధారంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీల నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని మసీద్ ఏ ఖమరున్నిసా, మస్జిద్ ఏ మహఫూజ్-బిన్-మహఫూజ్, మసీద్ ఏ సయ్యిదా అమీనా, మెరజ్ మసీద్‌లో షబ్ ఏ మేరాజ్ పర్వదినాన్ని నిర్వహించారు.

గాయకుడు నాగయ్యను ఆదుకోవాలి



నవతెలంగాణ- తాడూరు

తెలంగాణ ఉద్యమ గాయకుడు వెల్జల నాగయ్యను ప్రభుత్వం ఆదుకోవాలపి తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాము మాదిగ ఆదివారం తాడూర్ మండలం, బలాన్ పల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమగాయకుడు వెల్జల నాగయ్య ఆరోగ్య పరిస్థితి చాలా దీనంగా ఉందని, ఈ విషయం సామాజిక మాధ్యమాలో రాగానే వారు బలాన్‌పల్లికి చెరుకొని బాధిత కుటుంబానికి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కళాకారుడు, దళితుడు అయినందువలన తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో ఇతడిని భాగస్వామిచేసి కళాకారుల బంధు, అలాగే దళితబంధు డబల్‌బెడ్రూం ఇల్లు ఇవ్వాలని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని కోరారు. వీరితోపాటు తెలంగాణ దండోరా ప్రధాన కార్యదర్శి కల్మూరిరాములు మాదిగ, తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి మంతటిగోపి, జిల్లా అధ్యక్షుడు బొల్లె విష్ణు, శంకర్, వినోద్, డప్పు రవి తదితరులు ఉన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ -మాగనూర్

మండల కేంద్రంలోని బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జి పాలెం వెంకటయ్య ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సగరం రమేష్, ఉపాధ్యక్షుడిగా తలారి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా తిమ్మప్ప, కో-శాధికారిగా మహమ్మద్ హాజీబాబా, కార్యదర్శిగా కే రాజు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జి పాలెం వెంకటయ్య మాట్లాడుతూ..బీఎస్పీ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేస్తూ పార్టీని ప్రతి గడపకు ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారి చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి మహమ్మద్ అమీర్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కరుకు బసవరాజ్, ప్రధాన కార్యదర్శి కేవీ నరసింహ, కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి ఏరా కృష్ణ, వడ్వాట్ అధ్యక్షుడు నారాయణ, మల్లేష్, శంకర్, హనుమంతు పాల్గొన్నాం

బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన టి ఆంజనేయులు అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొం దుతున్నాడు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మెరుగైన చికిత్సనిమిత్తం రూ. లక్షా యాభైవేలు ఎల్‌వోసీని బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



పెద్దకొత్తపల్లిలో..



ఊరుకొండలో..



కల్వకుర్తి టౌన్‌లో..



తెలకపల్లిలో..

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

పట్టణంలో చిత్రపతి శివాజీ జయంతి వేడుకలను వివిధ సంఘాల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. చత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో శోభయాత్ర నిర్వహించారు. క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. ఆయన ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనరసింహారావు, మండల నాయకులు చిగుళ్లపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ: వీరత్వానికి మారుపేరుగా.. శత్రువుల పాలిట సింహస్వప్నంగా పేరు ప్రఖ్యాతులుగాంచిన గొప్ప మహావీరుడు చత్రపతి శివాజీ అని .. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని స్థానిక సర్పంచ్ దండోత్కర్ అనిత నాగోజి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పేటలో ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని శివాజీచౌక్‌వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దండేత్కర్ అనితనాగోజి మాట్లాడుతూ.. చత్రపతి శివాజీ మహరాజ్ మహావీరుడు, ధీరుడు, శూరుడు, యుద్ధతంత్ర నిపుణుడు, అన్నింటికీ మించి స్వాభిమానం కల దేశభక్తు డు అని కొనియాడారు. కార్యక్రమంలో శివాజీ యూత్ అధ్యక్షుడు రామాంజనే యులు, ప్రధాన కార్యదర్శి, వార్డు సభ్యుడు రేపని శ్రీను, సిద్దు, అజ్జు, యువ నాయకులు అశోక్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, అంజిరెడ్డి, రాజేందర్, శివ, శివాజీ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

తెలకపల్లి: ప్రతి వ్యక్తి జాతి నాయకుల స్ఫూర్తితో దేశభక్తిని కలిగి ఉండాలని సర్పంచ్ శైలజ భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మండల పరిధిలోని పెద్దూరులో జయంతిని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ లాంటి దేశభక్తి కలిగిన ధీరుల వీరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని దేశఅభివృద్ధికి నాయకులు, యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతుబంధు అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, గ్రామ అభివృద్ధి అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, వార్డుసభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, శివాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు యువకులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంతోపాటు పెద్దకార్పాముల, చంద్రకల్ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆంజనేయస్వామి ఆలయం నుంచి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహం వద్ద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పెద్దకార్పాములలో సైకిల్ మోటార్‌పై ర్యాలీ నిర్వహించి ఆంజనేయస్వామి ఆలయం వద్ద శివాజీ చిత్రపటా నికి పూలమాలవేసి నివాళులర్పించారు . అదేవిధంగా చంద్రకల్ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, ఉపసర్పంచ్ మాషన్న, వార్డు సభ్యులు ఎల్లయ్య, పెదకారుపాముల సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, భీమేష్, జలాల శివుడు, సింగిల్ విండోవైస్ ప్రెసిడెంట్ రాజు, మాజీ సర్పంచ్ దొండ శ్రీనివాసులు, దొండ సురేష్, బినమోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో యువతలో ఐకమత్యం పెంపొందుతుంది..

- జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్



నవతెలంగాణ - ఊరుకొండ

క్రీడల వల్ల యువతలో ఐకమత్యంతోపాటు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం.. పెంపొందిస్తాయని జెడ్పి చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్, సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడులు అన్నారు. ఆదివారం ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు, గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ కు జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారిరవీందర్ ముఖ్యఅతిథులుగా హాజరై క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం ఆదర్శప్రాయమని అన్నారు. క్రీడల వల్ల వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారుల మధ్య స్నేహబంధం ఏర్పడుతుందని.. క్రీడాకారులు గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలని తెలిపారు. క్రీడాకారులు క్రీడలు ముగిసే వరకు కలిసిమెలిసి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రమేష్, దేవాలయ చైర్మెన్ సాయిలు, నర్సింహ, శ్రీకాంత్, బాలరాజు, షఫీ, బాల్ నాగయ్య, మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డీ, రాంరెడ్డి, గెల్వలయ్య, కుమ్మరి శేఖర్, జంగయ్య, అర్జున్, ఫరీద్, ఆయూబ్ పాషా, అర్జున్ రెడ్డి, వివిధ ప్రాంతాలకు చెందిన క్రికెట్ క్రీడాకారులు, మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల నుండి వచ్చిన భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవాలి

నవతెలంగాణ- కందనూలు

పంచాయతీ వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవాలి జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ పాదయాత్ర యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పాలడుగు భాస్కర్ ఆధ్వర్యంలో కార్మికులు చేపడుతున్న పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు.. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. ఈ పాదయాత్ర గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లని కార్మిక ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గ్యార పాండు, ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతిరెడ్డి, వినోద్, మహేష్ , సిఐటియు నాయకులు వంగూరు రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మొట్ట మల్లేష్, వెలుగొండ రాములు, వేమయ్య, సయ్యద్‌పాష, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదల సబ్సిడీ పథకాలకు కేంద్రం కోత

- తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మానాయక్



నవతెలంగాణ- అచ్చంపేట

మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమ పథకాల పైన తీవ్రమైన కోత పెడుతుందని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మా నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సత్యలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ గిరిజన సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా మొదటి మహాసభ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ మాసభకు జిల్లా అధ్యక్షులు దేశ్యానాయక్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ధర్మనాయక్ మహాసభను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ప్రైవేటు వ్యక్తులకు ఇస్తూ.. పేదలను దూరం చేస్తుందన్నారు.రైల్వే వ్యవస్థలో 16 లక్షల మంది ఉద్యోగులు గతంలో పనిచేసేవారు. ప్రస్తుతం కేవలం రెండు లక్షల మంది మాత్రమే పని చేస్తున్నారని అన్నారు. రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో 50 శాతం సబ్సిడీలు కోత పెట్టిందన్నారు. పెట్రోల్, డీజిల్ వినియోగంలో 1,30,000.వేల కోట్ల సబ్సిడీ ఎత్తేసిందన్నారు. తెల్ల కార్డు కలిగిన పేదల కు రేషన్ షాపుల ద్వారా 24.రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చెసెవారు. ప్రస్తుతం కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారు. దింతొ పేదలు ఆకలితొ అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు ఒకఎకరా నుంచి 10.ఎకరాల భూమి ఉండాలని అటవీ హక్కుల చట్టం తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు అటవీ హక్కుల చట్టం ప్రకారం భూమిని కేటాయించాలన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్నా గిరిజన రైతులకు పట్టాలివ్వాలని, గత ఎనిమిది సంవత్సరాలుగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. జిల్లాలో 13 వేల మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 400 మందికి మాత్రమే అర్హత ఉందని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజవర్గంలోని అన్ని తండాలను ఏజెన్సీ గ్రామాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్, నాయకులు అశోక్‌నాయక్, దగ్యానాయక్, గోపాల్ నాయక్, లక్పతినాయక్, హరిష్ నాయక్, ఏజెన్సీ ఉపాధ్యాయుల సంఘం నాయకులు రాములు, శంకర్ , మహిళా సంఘం నాయకురాలు నిర్మల జిల్లాలోని వివిధ తండాల నుంచి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొనసాగుతున్న శివరాత్రి బ్రహ్మోత్సవాలు..

- రథోత్సవాన్ని ప్రారంభించిన జెడ్పీ చైర్ పర్సన్
- అధిక సంఖ్యలో హాజరైన భక్తజనం



ఊరుకొండలో..

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామంలో శ్రీ శివ రామాంజనేయ దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవాన్ని జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్, స్థానిక సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు, గ్రామ పెద్దలు, యువకులు, వార్డ్ సభ్యులు కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి.. శివ నామస్మరణ చేస్తూ తాడు లాగుతూ రథోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రమేష్, దేవాలయ చైర్మెన్ సాయిలు, నర్సింహా, శ్రీకాంత్, బాలరాజు, షఫీ, బాల్ నాగయ్య, మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శేఖర్ రెడ్డీ, రాంరెడ్డి, గెల్వలయ్య, కుమ్మరి శేఖర్, జంగయ్య, అర్జున్, ఫరీద్, ఆయూబ్ పాషా, అర్జున్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, గ్రామప్రజలు, పరిసర గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలోని శివాలయంలో ఆదివారం తెల్లవారుజామున మహాశివరాత్రి పర్వదినాల్లో భాగంగా గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవం అశేష జనవాహిని మధ్య వేద పండితుల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ డి భాస్కర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు .అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

పెద్దకొత్తపల్లి : ప్రతి ఆదివారం జరిగే నాయన నోని పల్లి మైసమ్మ జాతరకు ఈ ఆదివారం భక్తుల రద్దీ తగ్గింది. ఈ మైసమ్మ జాతరకు ప్రతి ఆదివారం వేల సంఖ్యలో మహబూబ్నగర్, హైదరాబాద్, అచ్చంపేట, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, గద్వాల, కర్నూల్ జిల్లాలలోని గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. హుండీ ఆదాయం 60 వేలు, 70 వేల మంది భక్తులు మైసమ్మ దేవతనుదర్శించుకున మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో చంద్రకాంత్ రెడ్డి తెలిపారు.

నర్వ: మండలంలోని మహాశివరాత్రి వారోత్సవాలో భాగంగా రాయికోడ్‌లో ఆదివారం శివపార్వతును భక్తులు, గ్రామస్తులు ఊరేగించి స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ -కల్వకుర్తి

పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని వివేకానందనగర్‌లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివేకానందనగర్ కాలనీవాసులు ఐక్యమత్యంతో ముందుకు సాగి కాలనీని అన్నిరంగాల్లో అభివృద్ధి పరచు కోవ డం అభినందనీయమని కొనియాడారు. వివేకానంద నగర్‌కాలనీ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనం తరం స్థానికులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, కిషోర్ రెడ్డి సూర్యప్రకాష్ రావు, భోజి రెడ్డి, కాలనీవాసులు శేఖర్ రెడ్డి, భీమ్‌రెడ్డి, రాంగోపాల్, విష్ణువర్ధన్‌రెడ్డి, తాహెర్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

తర్నికల్‌లో కూలిన భారత పరిశోధన సంస్థ బెలూన్

నవతెలంగాణ- కల్వకుర్తి

వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులను పరిశీలించేందుకు భారతపరిశోధన సంస్థ కల్వకుర్తి ప్రాంతంలో అంతరిక్షంలోకి బెలూన్లు వదిలారు. అందులో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో మండలంలోని తర్నికల్ శివారులోని వ్యవసాయ పొలాలలో ఆదివారం ఉదయం కూలి పోయాయి దాదాపు 800 కిలోల బరువు ఉండే బెలూన్లు నాలుగు రోజుల పాటు నాగర్ కర్నూల్ జిల్లా పరిసరాలలో ఆకాశంలో సంచరించి వాతా వరణంలో చోటుచేసుకునే మార్పులను నమోదు చేసి తిరిగి భారత పరిశో ధన సంస్థ వద్దకు వెళ్లాల్సి ఉంది. ఒక్కరోజులోనే బెలూన్ కూలిపోవడంతో భారత పరిశోధన సంస్థ అధికారులు ఆందోళన గురయ్యారు. వ్యవసాయ పొలాలలో భారీబెలూన్ కూలిపోవడంతో పరిసరప్రాంతాల రైతులు మొదట్లో తీవ్ర భ్రాంఢ్లను వ్యక్తం చేశారు. ఆ తర్వాత దీని విషయం తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. కూలిపోయిన శిథిలాలను భారత పరిశోధన సంస్థ అధికారులు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. 194 పంట పొలాలలో కూలిపోయిన బెలూన్

ఊరుకొండ : వాతావరణ వివరాల సేకరణ కోసం హైదరాబాద్ లోని భారత ప్రభుత్వ పరిశోధన సంస్థ టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సెంటర్ వారు అంతరిక్షంలోకి పంపిన ప్లాస్టిక్ బెలూన్ మిషన్ ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామ శివారులో కూలిపోయింది. సుమారు 800 కిలోల బరువు కలిగిన మిషన్ ను ఈనెల 17న అంతరిక్షంలోకి పంపినట్లు సమాచారం. సాంకేతిక కారణాలవల్ల అంతరిక్షంలోకి పంపిన ఆ యంత్రం ప్రమాదవశాత్తు నిర్మానుష్య ప్రదేశంలో కూలిపోయింది. మిషన్ కు సంబంధించిన ప్లాస్టిక్ బెలూన్ ఊరుకొండ మండల శివారులోని బండారి బాలయ్య వ్యవసాయ పొలంలో పడిపోయింది.

తైక్వాండో కలర్ బెల్ట్ టెస్ట్ విజయవంతం

నవతెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలో గర్ల్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఆదివారం తైక్వాండో విద్యార్థులు కలర్ బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. విద్యార్థులకు ఫైట్స్ వివిధవిభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టు సర్టిఫికెట్ అందజేశారు. ముఖ్యఅతిథులుగా డీఈవో ఆఫీస్ అధికారులు వెంకటేశ్వర్లశెట్టి, జిల్లా సైన్స్ అధికారికృష్ణారెడ్డి పాల్గొని విద్యార్థులకు బెల్ట్‌సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తైక్వాండో జనరల్ సెక్రటరీ మాస్టర్ రవికుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్, కల్వకుర్తి సామనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టును అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం



నవతెలంగాణ- కందనూలు

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కందికొండ మోహన్ ప్రముఖ జర్నలిస్ట్ సతీష్ చందర్‌తోపాటు, జర్నలిజం కళాశాల కరస్పాండెంట్ గౌరీ మేడం, కవి జయరాజు ఇతర మేధావులను అప్రజా స్వామిక పద్ధతిలో అరెస్టు చేయడం సరైనది కాదని వారిని వెంటనే వారిని విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. భారత రాజ్యాంగం, మనుధర్మ శాస్త్రం గురించి వివరించడానికి ముఖ్య వక్తగా హాజరై భారత రాజ్యాంగం గురించి వివరించి మనుధర్మ శాస్త్రంలో ఉన్న మంచి చెడులను వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనుధర్మ శాస్త్రం అవలంబింబించిన చెడులను చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ బాధ్యత భుజాన వేసుకున్న మేధావులను సరైంది కాదని వారిని విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని స్థానిక పోలీసులను కోరారు.